# సెక్షని


## వడ్డెర చండీదాస్

'గురూ గురూ కాస్తాగ్గురూ' అని క్రోరెడ్డి కాగ్గోల చేస్తూ గిలగిల్లాడిపోతే, స్కూటర్ యింజన్ ఆపి —

క్రోరెడ్డి వొళ్ళందుకు తప్ప మరెందుకూ అలా గిలగిల్లాడిపోడు. చేతిలోని ఐస్‌ఫ్రూట్ లాగేసుకుంటూంటే చిన్న పిల్లాడు గిలగిల్లాడినట్లు గిజగిజలాడిపోతాడు-వాడి దృష్టిలో ఆడది పడినప్పుడు అలా అని క్రోరెడ్డిని మరోలా అనుకోకూడదు. రైలు వాట్ఫారాలమీదా, సాయంకాళ షాపింగ్ సెంటర్లోనూ, ఆడపిల్లల కాలేజీగేట్ల ముందరా, సినిమాహాళ్ళ దగ్గరా చిత్తకార్తె కుక్కల్లా తిరిగే వాళ్ళంటే క్రోరెడ్డికి పరమ అసహ్యం. ఆడవాళ్ళని అందు గురించి అంచనా వెయ్యటం. ఆ మీదట తన అంచనా ఎంతవరకూ కరక్టో తెలుసుకోవడమూ అతనిక్కసరదా. ఎప్పుడన్నా బాగా అవసరంగా అనిపిస్తే పదో పరకో పారేసి కంపెనీ గుంటతో తీర్చేసుకుంటాడు.

క్రోరెడ్డి నరసరావుపేటలో హైస్కూలు





బేలూరు శిల్ప యక్షిణిలో

చదువుకి ముందు మా వూళ్ళో వీధిబడి దగ్గర్నుంచి తెలుసు. ఒకే వీధి నాలుగిళ్ళు విడిచిన మేనమామ కొడుకు వరస. యింటర్లో మార్కులు రాక వాడు బియ్యేలోనూ, సీటొచ్చి నేను మెడిసిన్‌లోనూ చేరిపోయాం. యిద్దరం గుంటూర్లోనే అవటంవల్ల యెప్పుడూ కలిసే గడిపే వాళ్ళం. లలిత కళలూ, సాహిత్యమూ లాంటి ఆసక్తులొద్దులు కోకండానే జనరల్ మెడిసినూ, సైకో పేథాలజీలు చదివి ప్రభుత్వ డాక్టర్‌గా చేరి అసిస్టెంటుగా పని చేస్తున్నాను. రెండేళ్ళు సికిందరాబాద్ గాంధీలోనూ, మూడేళ్ళు తిరపతి రూయాలోనూ పని చేశాను.

ఈ కెజీహెచ్ కొచ్చిన యీ రెండేళ్ళ నుంచి వీడితో మళ్ళీ సాంగత్యం. వీడు బియల్ మిడికాక, యీ విశాఖలో తెలిసిన పెద్దలాయన దగ్గర అప్రెంటిసుగా చేరి, రెండేళ్ళకే సొంత ప్రాక్టీసు పెట్టి బాగా పుంజుకున్నాడు. మరీ డబ్బుమనిషి కానందునా, బీదకేసులూ సానిపాపల కేసులూ తీసుకోవటం వల్లా ఐదేళ్ళలోనే బాగా పేరొచ్చింది. పెళ్ళిపెటాకులూ లేవు. వీడికి పైనాకిందా అన్నలూ తమ్ముళ్ళూ అక్కలూ చెల్లెళ్ళూ వున్నందున అమ్మా నాన్నలు కొన్నాళ్ళు చెప్పిచూసి వీడి పెళ్ళి విషయం వొదిలేశారు.

'ఆ అమ్మాయేరా-', అంటున్నాడు.

తల పక్కకి తిప్పి చూశాను-

బేలూరు శిల్ప యక్షిణిలో కేబరే డ్యాన్సర్ని సంలీనం చేసి కాశ్మీరిసిల్కు చీరా బ్లౌజూ అత్యధునాతనంగా కడితే, గాలికి నేలవాలిన పవిటను అమాంతం తీసి కప్పుకుంటే సంగనాచిలా అనుకుంటారేమోననీ, అలాగే వొదిలేస్తే బరితెగించిన ధాన్లా అనుకుంటారేమోనని అనుకునే సందిగ్ధ ముగ్ధసుందరిలా వుంది.

చివరికి ఆరవిచ్చిన కనకాంబరం పువ్వులా వున్న ఆమె బొట్టులో చిక్కుకు పోయిన నా చూపును గుంజుకుని కోప్రెడ్డి వైపు తిరిగాను.

చెప్పు అన్నట్లుగా కనురెప్పలు కదుపుతూ చూశాడు.

పొట్టీ పొడవూ లావూ సన్నమూ కాదు బొద్దుగా వుంది. బుట్టబొమ్మగానీ జ్వరపడి లేస్తే యిలా వుంటుంది. జుట్టులో ముంగురుల్లో కనుబొమలో చనుకట్టులో ప్రత్యేకమైన అందం వున్నందువల్లనే కాక యెందుకో ఆ రూపం యెంతో అందంగా, పసందుగా వుంది. ఆర్కు వెల్డింగ్‌కి జీవకళ కూడా వుంటే, ఆ కళ్ళలని మెరుపులా వుంటుంది. సెక్సీగా వుంది. కట్టులో, బొట్టులో తీరులో కాక, అంతర్లీనంగా అందాన్ని సెక్సించిన అందమైన సెక్సీతనపు అందం—యెక్సోటిక్ బ్యూటీ. సెడక్టివ్ మాగ్నెటిజంలాంటి ఆకర్షణ. చలి చలిగా చుట్టేసే బిగలాగే కార్తీకపు సొగసు వెన్నెలలా; సెగసెగగా గుచ్చుకుని కాల్చే బస్సు అద్దంలోంచి వుదయపు మాఘ సూర్యకాంతిలా; హాయిగా అనిపించే తీపులాంటి ఆకర్షణ. ఆ ఆకర్షణ పరిధి సుడిగుండం లాంటిది, ఆ ఆకర్షణ పరిధిలో పడితే మరి అంతే సంగతులు.

కోపమొచ్చినప్పుడు యెదుటి వ్యక్తిని అదుపులో పెట్టగల శక్తి ఆ ఆకర్షణలోని మరో ప్రత్యేకత. లేనప్పుడు యెంతో హుందాగా, సాదాగా, సాఫీగా, సౌమ్యంగా, ఆత్మీయంగా అనిపిస్తుంది.

ఆ భిగినడలని అవయవాల అపురూపం. యింకా కనకపోతే పదేళ్ళదాకానూ, కని వుంటే యెప్పటికీ అపరూపం అవదు.

యెవరో వయసుమళ్ళినావిడతో చిన్నగా మాట్లాడుతూ చిర్నవ్వింది. నవ్వులో యెంతో స్వచ్ఛత.

ఈమె గురించే కొన్నేళ్ళుగా కోడ్రెడ్డి నన్ను బోరుతున్నాడు. ఈమె విషయంలో వాడేదో 'యిడి'లో పడ్డాడేమోనని నా అనుమానం. 'వారే కోటిగా నీ వొంటికీ, మనసుకీ అలవాటులేని వ్యవహారం—' అని చెప్పబోయాను. 'ఛా, అదేం లేదురా,' అని అన్నాడుగానీ నా కెందుకో సందేహంగానే వుంది. వీడి అకడెమిక్ యింటరెస్ట్ లాంటి జనరల్ క్యూరియాసిటీ సరదాని మించిన పర్సనల్ అటాచ్‌మెంట్ అని అనిపించింది, ఐతే, వాడేమీ కళ్ళుమూసుకుని కాని పని చెయ్యడనే నమ్మకమూ నాకుంది.

* * *

వోనో జొచ్చి. "నాకు మాలతి రోజూ కల్లోకొస్తాందిరా!" అన్నాడు.

మాలతి, ఆ బేలూరు శిల్పయక్షిణి పేరు.

"నీ పుణ్యం. నీలాంటి వాళ్ళని నమ్ముకుని బతుకుతున్న యీ విశాఖ సానిపాపలకి అన్యాయం చెయ్యకురోయ్, కావాలంటే రేపు ఆస్పత్రికి రా, యెలక్ట్రిక్ షాక్ థెరపీ ఇస్తాను అవసరం ఐతే." అని నవ్వాను.

ఆమె గురించి చాలా భోగట్టా సేకరించాడు. ఆమెది యేలూరట తండ్రికి బాగా ఆస్తీ రాజకీయప్పలుకుబడీ వుందిట. పాతికేళ్ళ వయసు టీనేజ్‌లోనే పెళ్ళయింది పెళ్ళికిముందు పక్క చూపూ, పెళ్ళయాక పెచూపూ లేవట యెవుసన్ ఆఫ్ నో అఫెయిర్స్ చాలాఅన్యోన్యమైన దాంపత్యమట. పెళ్ళినాటికి ఇంటర్ చదివుండాలి. భర్త నెల్లూరులో వుద్యోగం చేస్తున్నప్పుడు. కాలేజీలో బియ్యే చదివిందట. యింట్లో యేం తోచక యిక్కడికి బదిలీ ఐయేణ్ణర్ధం యూనివర్సిటీలో యెం యే చదువుతోందిట. ఆమె చదువుకోవాడదన్నట్లుగా, 'ఆమె కిప్పుడు చదువు దేనికి చెప్పు' అని కోడ్రెడ్డి అంటే "పెళ్ళయిన ఆడపిల్లలూ, పెళ్ళికాని ఆడపిల్లలూ అంతకంటె పెద్దవాళ్ళే చదువుకుంటూంటే తనెందుకు చదువుకోకూడదు?" అన్నాను. 'అంతిదిగా అనిపించే యువతి కనిపిస్తాంటే కుర్రాళ్ళకి నిగ్రహించుకోలేక చచ్చేదాపై పోదూ!' అన్నాడు. 'వాళ్ళు చూడటం నీకు జెలసీ అని చెప్పరాదూ!' అన్నాను 'మనలో మాట, ఆ మొగుణ్ణి చూస్తే నాకు చెడ జెలసీ అనుకో అట్లాంటి భార్య దొరకడం నిజంగా అదృష్టమనుకో' అన్నాడు.

కలిసిన ప్రతిసారీ, ఆ ఏలూరు శిల్పసెక్షిణి గురించి నన్ను వూదరగొట్టిగాని వదలడు

* * *

## చెట్లు

చెట్లు మాట్లాడవు
చిగుళ్ళను పలికిస్తాయి.
ఆకులు విడాకు లిచ్చినప్పుడు
ఆత్మతో నవ్వేస్తాయి.

చెట్లు పోట్లాడవు
చిరశాంతిని వరిస్తాయి.
నెత్తురు పీల్చే జలగలొచ్చినా
నీడల్ని వర్షిస్తాయి.

చెట్లు నిట్టూర్చవు
జుట్లు పెంచుకుంటాయి.
తెగ కురిసే మంచుకు జడిసి
తిరపతిని స్మరించుకుంటాయి.

చెట్లు నిద్రించవు
శిరసెత్తి చూస్తాయి.
కాళ్ళతో చీకట్లను పీల్చి
కళ్ళతో వెలుగు లందిస్తాయి.

—డాక్టర్ సి. నారాయణరెడ్డి


## ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతుల మీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20, 000 లేక అపైన ఋణం లభించును
వ్రాయండి లేదా సంప్రతించండి. ఫోను : 395126

SUPREME CORPORATION (BANKERS)
F-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tredeo Road, BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో

## కలలు-వాటి ఫలితాలు

కలలు ఎందుకు వస్తాయి? ఎప్పుడు వస్తాయి? ఏ కలకు ఫలితం ఉంటుంది? ఎలాంటి కలకు ఎలాంటి ఫలితం ఉంటుంది? అన్న విషయాన్ని గూర్చి ఆంగ్ల, సంస్కృత, తమిళ గ్రంథాల్ని పరిశోధించి, సమగ్రంగాను, విపులంగాను వివరిస్తూ వెలువడిన మొట్టమొదటి గ్రంథం.

ఇందులో పిల్లలకు, పెద్దలకు, స్త్రీలకు, పురుషులకు వచ్చే వేలాది కలలకు వివరంగా ఫలితాలు ఇవ్వబడ్డాయి. ఎలాంటి కల వచ్చినా ఇతరుల సహాయం లేకుండా తమంతట తామే ఈ పుస్తకం చదివి తమ కలల ఫలితాన్ని తెలుసుకోవచ్చు.

ఆర్ట్ పేపరుపై, అందంగా ముద్రించబడిన త్రివర్ణ ముఖ చిత్రంగల జాకెట్ కవరుతో—

వెల : రు. 10-00 పోస్టేజి రు. 3-00

ప్రతులకు :

SREE ARUNA BOOK HOUSE
103, Narayana Mudali Street, MADRAS—600 001.

# ఆనందమార్గం

అది నాలుగు రోడ్ల కూడలి. అక్కడ రెండు పార్టీలవారు భయంకరంగా కర్రలు, కత్తులతో పోట్లాడుకుంటున్నారు. ఇంక కొద్దిసేపట్లో, కొన్ని తలలు ఎగిరిపోయేటటుగా వున్నయి వాళ్ళ మధ్యకు వెళ్ళి వాళ్ళపోటాట ఆపాలని అక్కడ చూస్తున్నవాళ్ళకు అనిపించినా ముందు తమ తలకాయలు బద్దలవుతయో; మోననే భయంతో ఎవ్వరూ ముందుకు వెళ్ళలేకపోయారు ఇంతలో పెద్ద వీరుడులాగా రాంబాబు రెండు పార్టీల మధ్యగా వెళ్ళి ఆవేశంగా: "ముందు నన్ను చంపిన తరవాత మీ శత్రువులని చంపండి'' అని రోడ్డు మధ్యగా పడుకున్నాడు. అంతవరకు ఎంతో కక్షతో అవతల పార్టీని చంపాలనే ఆవేశంతో వున్న రెండు పార్టీల వాళ్ళు తమ కర్రల్నీ, కత్తుల్నీ దించి ఎవ రిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు.

అదిచూసిన పెద్దమనుషులు ఆశ్చర్యంగా రాంబాబువైపు తిరిగి "ఎంత త్యాగానికి సిద్ధపడ్డావు రాంబాబు ఇంకా నయం వాళ్ళు ఆవేశంతో ముందు నీ తల ఎగరగొట్టలేదు'' అన్నారు అందుకు రాంబాబు చిరునవ్వుతో "అయ్యా నాకు మాత్రం నా ప్రాణం అంటే తీపి లేదుటండీ! వాళ్ళందరూ నన్ను ఏమీ చెయ్యరనే ధైర్యంతోనే వాళ్ళ మధ్యకు వెళ్ళేను. ఎందుకంటే ఆ రెండు పార్టీల్లో వున్న ప్రతి ఒక్కరికీ నేను చాలా అప్పు బాకీ వున్నాను ''

—మిరియాల దేవికారాణి గుంటూరు-4

★

ఒకడు ఇలా ప్రేమలేఖ రాశాడు:

మై డియర్ కాంతం
నీ వయసే అయస్కాంతం
నిన్ను ప్రేమించాను సొంతం
నీవే నా సొంతం
మన ఎపుడు మనకి ఏకాంతం

దానికి రిప్లయి ఆ అమ్మాయి ఇలా రాసింది:

ఎప్పుడొచ్చింది నీకి పోయేకాలం
ప్రతికాలని లేదా కలకాలం

—యన్ విజేంద్రనాథ్ ప్రసాద్

★

ఆర ఏమేవ్! ఈ పుస్తకం ద్వారా ఇంట్లో కూర్చునే డబ్బు చేసుకోవచ్చునట.

ఇంట్లో చేసిన డబ్బు చెల్లుతుందండీ?

—కుమారి యమ్. సుజాత

వో కేస్‌హిస్టరీ స్టడీ చేస్తున్నాను. కోట్రెడ్డి, సుడిగాలిలా వొచ్చిపడి 'ఆదివారం సాయంత్రం ఇక్కడున్నావేంరా. ఇంటికెళ్తే క్లినిక్‌కి వెళ్ళావని చెప్పారు" అన్నాడు.

నేనేదో అనేలోగానే "నీతో సినిమా ప్రోగ్రాం అనుకుని వొచ్చాను. లేలే" అన్నాడు

"ఈ పూట వో స్పెషల్ అపాయింట్‌మెంట్ ఇచ్చా నొకతనికి అన్నాను.

"స్పెషలూ లేదు గిషలూ లేదు. ఈ కేసులు యెప్పుడూ తగలదేవేగా " అన్నాడు.

"కోర్టులంటే వాయిదా వెయ్యొచ్చుగానీ, ఆస్పత్రులు వాయిదావేస్తే వ్యాధులు పూరుకోవు "

"యిది హాస్పిటల్ డ్యూటీకాదు కన్సల్టింగ్ వోన్లీ పద పద అరవిడీ ఆలూకూరతో తిందాం హేమమాలిని." అని హడావిడి పెస్తూంటే

"చెప్పేది వినరా స్పెషల్ అపాయింట్‌మెన్ట్ అనటంలేదూ? చాలా యింటరెస్టింగ్ కేస్ నువ్వూ వుండుపోనీ లోన అని భార్య నసేమిరా దేనికీ వొప్పుకోదట. అసలాభ్యాసే లేదట ఆవెకి తను బలవంతంగా చేస్తే బిగదీసుకునుండిపోతుందట. కనీసం. స్పర్శించటం కౌగిలించుకోట మేదీ చెయ్యదట. గిల్ కాంప్లెక్సూ కాదు యిన్‌హిబిషెడూకాదు ఆవిషయాలు యెంతో ఫ్రీగా మాట్లాడుతుందిట సందర్భం వస్తే. పోనీ అన్య మనస్కమూ అంటే అదీ కాదట శారీరక లోపమూ లేదట అదీ సమస్య. ఆమె నొకసారిచూసి పరీక్షించాలి తీసుకు రమ్మన్నాను "

"ఐతే నీ దగ్గరికి దేనికి-డబ్బూ. టేమూ.

## గమనిక

అనివార్య కారణాలవల్ల ఈ వారం ఆఫ్‌సెట్ సినిమా పేజీలు యివ్వలేకపోతున్నందుకు విచారిస్తున్నాం.

— ఎడిటర్

శ్రమా అన్నీ వృధా అవటానికా కాకపోతే! పాపం, అతన్ని హింసించక నీకేం తెలవదు నే చెప్తున్నా విను. దాన్నొదిలేసి లక్షణంగా మరో పెళ్ళి చేసుకుని హాయిగా వుండమని చెప్పు కానీ అట్లాంటి జిడ్డు ముండలు వొక పట్టాన వొదలరు. పాతివ్రత్య ప్పీనుగులై. నా దగ్గరికి పంపు. అట్లాంటి సరుకునెలా వొదిలించుకోవాలో నే చెప్తా. పెళ్ళాం అటాంటి రాచిప్పైతే - అనే భయానికేగా నే పెళ్ళిచేసుకోంది - యెప్పటికైనా చేసుకుంటే - పదేళ్ళాగి, మీ పెద్దమ్మాయి పెద్దదవగానే చేసేసుకుని నీకు అల్లుణ్నవుతాన్లేరా" అని లేచాడు నవ్వేతూ.

"కాస్సేపు వుండి. ఈ కేసు చూసి పోకూడదూ?" అన్నాను.

"అట్లాంటి అంట్లముండనా " అంటూ వెళ్ళిపోయాడు

నేను, మళ్ళీ ఇందాక చూస్తున్న కేస్ హిస్టరీ తెరిచాను.

అరగంట గడిచింది. ఆరున్నర బెల్ మోగింది. రమ్మన్నాను. గుమ్మంలోంచి అతను లోనకి అడుగులు వేశాడు.

అతని ప్రక్కన—

నమ్మలేనట్లుగా మళ్ళీ మళ్ళీ శాస— మాలతి!

